# నన్ను గురించే

[ఇది జరుగుతున్నంతసేపు బస్సు స్టాపింగ్ వాతావరణం. సైకిల్సు, రిక్షావాళ్ల వార వార, ఐస్‌క్రీం అమ్ముకొనేవాళ్ళు, బిచ్చగాళ్ళు, మొదలైన వాతావరణం. ఏక కాలంలో వాతావరణం, సంభాషణలు జరగాలి.]

## 1

శివుడు: ఒరేయ్, ఒరేయ్ రామడూ! నిన్నేరా పిలిస్తే పలకవేం?

రాముడు: నన్నా?

శి: అవున్రా నిన్నే.

రా: ఎవరండీ మీరు?

శి: హారి నీ దుంపతెగా. నన్నే ఎరగవ్రా!

రా: ఎవరు మీరు. ఎప్పుడూ చూసినట్టు లేదు.

శి: బాగా జ్ఞాపకం చేసుకో.

రా: ఏమో గుర్తుకు రావటంలేదు.

శి: ఎవరైవుంటానో, కొంచెం ఆలోచించు.

రా: ఆలోచించేందుకి నాకు తీరుబాటు లేదు.

శి: ఇష్టమొచ్చినంత టైము తీసుకో. ఇప్పుడొచ్చిన తొందరేముంది?

రా: బాగానే ఉంది. అవతల నాకు ఆఫీసుకు వేళయింది.

శి: అయితే మనకేం.

రా: అవును మీ సొమ్మేం పోయింది. పోతే నా ఉద్యోగం పోతుంది.

శి: తుమ్మితే ఊడే ముక్కు ఎంతకాలం ఉంటుంద్రా?

రా: ఉన్నన్నాళ్లు ఉంటుంది. ఇంతకీ మీ రెవరో చెప్పారు కారు.

శి: చెప్పుకోవాలి మరి.

రా: బాబూ, మీ కో నమస్కారం, నా దుంప తెంచక, మీ రెవరో, నాతో మీకేం పనో వేగిరం తేల్చి చెప్పండి.

శి: నీ తెలివి తెల్లారా. నన్నే పోల్చుకోలేకపోయావా? నువ్వేరా నేను.

రా: మీ రనేది ఏమిటో నాకు బోధపడలేదు. మళ్ళీ చెప్పండి. ఎవరన్నారూ?

శి: నువ్వేరా నేను.—అన్నాను.

రా: అంటే.

శి: తెలుగు భాషలో 'నువ్వేరా నేను' అంటే ఇంకో అర్థం లేదు.

రా: ఏమిటో మీ భాష నాకు బోధపడలేదు.

శి: అవును బోధపడదులే. నాకు తెలుసుగా.

రా: ఏదో నాకు తెలిసేటట్టు వివరంగా మీ రెవరో దయచేసి చెప్పండి?

శి: చెప్పానుగా, నువ్వే నేను అని.

రా: మీరు నేనా? నేను మీరా? ఏమిటీ గారడీ?

శి: గారడీ. గారడీ కాదురా; వస్తుమాత్ర శుద్ధ నిజం ఇది.

### "ఆరుద్ర"

రా: నా కేమయినా మతిపోయిందా, కలగంటున్నానా, జ్వరం వచ్చిందా?

శి: లేదురా నాన్నా, లేదు. నువ్వు ముమ్మాటికీ, బస్సు స్టాండుదగ్గర బస్సు కోసం కాచుకొని ఉన్నావు. నీమతి ఎక్కడికీ పోలేదు. నా తలలోనే ఉంది. నా తల ఇంపీరియల్ బాంక్ సేఫు లాంటిది. అందులో దాచిన వస్తువులు ఎక్కడికీ పోవు.

రా: ఏమిటో నా కిదేం బోధపడటం లేదు.

శి: ఇందులో బోధపడకపోవడానికి ఏముందిరా టెండ్రీ. నువ్వూ నేనూ ఒక తల్లి కడుపులో పుట్టి—

రా: అబద్ధం, నేను మా తల్లికి ఒక్కణ్ణే కొడుకుని.

శి: అది నీ ఉద్దేశం.

రా: మర్యాదగా మాట్లాడు.

శి: కడాకూ వినరా. వినకుండా ఎగురుతావేం? నువ్వూ నేనూ ఒక తల్లికడుపున పుట్టి—

రా: అదుగో మళ్ళా ఆ కూతలే కూస్తావ్. మళ్ళా అన్నావంటే దవడపళ్లు రాలగొడతా.

శి: రాలకొట్టేందుకి నాకు పళ్ళు లేవులే. నువ్వూ నేనూ ఒక తల్లికడుపున పుట్టి, ఒక శరీరంలో పెరిగాం.

రా: ఒక శరీరంలోనా.

శి: అవున్రా, నాయనా అవును. ఒకే ఒక్క శరీరంలో ఇద్దరం పెరిగాం.

రా: నేన్నమ్మను.

శి: నమ్మి నమ్మక పో, ఇదిమట్టుకు వాస్తవం.

రా: నువ్వూ నేనూ ఒకే శరీరంలో పెరిగితే, మరి నిన్నెప్పుడూ నేను చూడలేదేం?

శి: నీ వీపెలాగుంటుందో నీకు తెలుసున్రా?

రా: తెలీదు.

శి: అయితే నోరు మూసుకుని నేను చెప్పింది విను.

రా: వింటాను. ఉండుండు. ఎవరో నన్ను పిలుస్తున్నట్టుంది. ఆ ఎవరు?

రాజారాం: ఏమండీ. శివరామయ్యగారూ. ఏమిటి మీలో మీరే ఏదో మాట్లాడుకుంటున్నారు.

శివ: ఆ. ఏమంటారూ.

రా: } రాజారాం గారూ. అయ్యో
కంఠం: } అయ్యో ఏమన్నారు.

రాజా: ఆ. ఏమిటో మీలో మీరే ఏదోమాట్లాడుకొంటున్నట్టుందన్నాను.

శివ: ఆ. అదా. అ. అ. (నసుగుతాడు)

రాజా: అవును. ఈ బస్సుకోసం కాచుకోనేసరికి కునుకు పడుతుందెండి.

శివ: ఆ. కునుకు కూడానా. అందులోకీ ఈ రోదలో.

రాజా: అవున్లెండి. ఒకబస్సూ రాలేదూ

శివ: లేదండి. పావుగంటాయి వెయిట్ చేస్తున్నాను. ఆఫీసు వేళయిపోయింది. మీరెంతదాకా?

రాజా: ఇంట్లో బాధ పడలేక ఏవో నగలు కొందామని.



'నన్నా?'
'అవున్రా నిన్నే?'
'ఎవరండీ మీరు?'

శివ : అవునౌను. ఇంటిలోని పోరు ఇంతింత కాదయా అన్నట్టు వీళ్ళపోరొకటి. నేనూ వస్తున్నాను. వీళ్ళతో వేగలేక. ఆ. ఇంతకీ బంగారమెలా ఉందండి?

రాజా : దెబ్బయి ఐదో దెబ్బయి ఆరో ఉంటుంది.

శివ : అవునేండి. ఆపైనాని వయస్సా బంగారం ధరా ఇంతా అని చెప్పి చెప్పలేం.

రాజా : బాగా చెప్పారు. ఏం బంగారం ధర అడుగుతున్నారు. ఏమైనా నగలు మారుగా కొందామనా?

శివ : నా అర్జనకు కొనడం కూడానా. అమ్ముదామనే.

రాజా : అదేమిటండీ అలా అంటారూ. మీ కేంలోటు. నెలకి నాలుగువందలు సంపాదిస్తారాయె.

శివ : ఏం సంపాదనో. ఒక పంటికిందికి రావటం లేదు. ఎంత నోటికి అంత గాలిఅనీ.

రాజా : అదుగో బస్సొస్తున్నది. (బస్సు హారను. బస్సు చప్పుడు)

కండక్టర్ : ఎవరేసు, ఎవరేస్. ఒక్క రుచా.

రాజా : శివరామయ్యగారూ, మీ రెక్కండి. ఆఫీసు వేళ మించిపోతుందంటు న్నారు.

శివ : థేంక్స్, సెలవు.

## 2

(ఇది జరుగుతున్నంతసేపు చలనంలో, నిండివున్న బస్సులోని వాతావరణం. ఇద్దరు ముగ్గురుగా, సంభాషణలు, గంటలు, డ్రైవరు ఏదో మిరికొ, కండక్టరు నోటితో ఈళ, 'ఫుల్లో పోంగో,' 'టిక్కెట్ సార్,' 'చిల్లరిస్తే' మొదలైన వాతావరణం.)

శివ : ఏమిరా రాముడూ.

రా : నాతో మాట్లాడకు.

శి : నీతో కాక పోతే ఇంకెవరితో మాట్లాడమంటావ్.

(బస్సులో నవ్వులు)

రా : చూడు వాళ్ళంతా ఎల్లా నవ్వుతున్నారో.

శి : వాళ్లు నవ్వుకొంటే నీకేం?

రా : నాకేమా? మా బావుంది నీతో. వాళ్ళు నన్ను చూసే నవ్వుకొంటున్నారు.

కండక్టర్ : ఎన్న సార్. ఎంగె పోవుణుం. టికెట్ సార్.

శి : టికెట్టు కొనరా.

రా : రెండు పారిస్.

కండ : రెండా సార్. రెండావదు ఆసు యారు సార్.

రా : ఆ. ఆ. ఒకటి. ఒక పారిస్.

(బస్సులో నవ్వులు)

రా : చూడు నువ్వేమిటి చేశావో.

శివ : నేనేమిటి చేశాను మధ్యన.

# ★ నన్ను గురించే ★

రా : చేసింది నువ్వు కాదూ. నువ్వు నవ్వులపాలు చేస్తున్నావు. ఇంకా ఏం చెయ్యాలి?

శి : అదేమిట్రా.

రా : నా శరీరం చూసి వాళ్ళు నవ్వుకొంటున్నారు. నేను ఇద్దరు మనుష్యుల బరువు ఉన్నాను. అందుకే రెండు టికెట్లు కొంటున్నా ననుకొంటున్నారు గాబోలు.

శి : అందులో తప్పేముంది.

రా : తప్పు కాదూ. అవును నీకేం తెలుస్తుంది. ఎద్దు పుండు కాకికి రుచి. అవును. నన్ను గురించి ఎవరే మనుకొంటే నీకేం?

శి : అదేమిట్రా. అలా అంటావు. నిన్నంటే నన్ను అన్నట్టు కాదూ. నిన్ను గురించి ఎవరే మనుకొన్నా నన్ను (ఎవరో, స్టాపింగ్ హోల్డాన్) గురించి అనుకొన్నట్టే లెక్క. ఏం ఇవకు. అదుగో చోటు ఖాళీ అయింది. కూర్చో.

కండె : నాయర్ రోడ్. హోల్డాన్. ఒక్కరుదా. యహిమ్లే.

రా : నువ్వు కూర్చో నేను నించుంటా.

శి : నీ తెలివి తెల్లవారా. నువ్వు కూర్చుంటే నేను కూర్చున్నట్టే. మరిచి పోకు. నువ్వూ నేనూ ఒకే శరీరంలో ఉంటున్నాం.

రా : ఆ. అవునుకదూ.

శ్రీనివాసమ్మ : ఏమండోయ్ శివరామయ్యగారూ.

శివ : ఒరే రాముడూ ఎవరో పిలుస్తున్నార్రా నిన్ను. జవాబు చెప్పు.

రా : ఎవర్రా అది. నువ్వు జవాబు చెప్పు.

శ్రీని : ఏమండోయ్, శివరామయ్యగారూ,

శి : పలకరా, ఆవిడేమయినా అనుకొంటుంది.

రా : అబ్బ నువ్వు జవాబు చెప్పరా.

శి : ఆవి డెవరో నాకు తెలీదు.

రా : అయితే నాకుమట్టుకూ తెలుసునా ఏమిటి ?

శి : తెలిసే ఉండాలి.

గానకళాబోధిని
గొప్ప సంగీత గ్రంథము. చిన్నలు, పెద్దలకు గవర్నమెంటు పరీక్షలకు ఉపయోగపడును. 800 పేజీలగల పుస్తకము. వెల రు. 10/-
బాలసరస్వతీ బుక్ డిపో కర్నూలు.
అన్ని పుస్తకశాలలవద్ద అర్డర్లు పంపబడును

శ్రీని : ఏమండీ. శివరామయ్యగారూ. మాట్లాడరేం. పలుకే బంగారమా ?

శివ : ఎవరూ బంగారమా.

శ్రీని : బంగారాన్ని కానండీ. బంగారమ్మ చెల్లెల్ని సీనమ్మని.

శివ : ఓహో సీనమ్మా, మరిచేపోయాను కులాసాగా ఉన్నావా ?

శ్రీని : అవును. మే మెందుకు జ్ఞాపకముంటాము లెండి.

శివ : ఏదో పరధ్యాన్నంలో ఉండి చూడలేదు.

శ్రీని : మేం కనబడతామా ?

శివ : కూర్చో, నిల్చొనే ఉండిపోయావు.

శ్రీని : మీరు కూర్చోండి.

శివ : పరవాలేదు కూర్చో.

కండ : రైట్ రైట్ రైట్ రైట్.

శి : ఏవిరా రాముడూ.

రా : ఏవిరా.

శి : ఎవర్రా ఆవిడా.

రా : ఎవరైతే నీకెందుకూ ?

శి : ఒరే నాదగ్గర దాస్తావుట్రా. చెప్పరా.

రా : నేను చెప్పను.

శి : చెప్పరా నేను మరెవరితోనూ అనను.

రా : నీకా సంగతులు అనవసరం.

శి : నీ వాలకం చూస్తే ఏమైనా

రా : ఛ. ఛ.

శి : ఈ సంగతి మన ఆవిడకు తెలిస్తే ప్రమాదం రోయ్.

రా : ఛీ దుర్మార్గుడా.

శివు : ఈ వయస్సులో నీకీ పోయే కాలమేవిటి?

రా : నేనలా పోతే నీకేం ?

శివు : అయితే అఘోరించు.

శ్రీని : కూర్చోండి శివరామయ్యగారూ.

శివు : కూర్చోకురా. ఎవరేనా చూస్తే ఏమేనా అనుకొంటారు.

రా : అనుకొంటే అనుకోనీ.

శ్రీని : ఏమిటి అదోలా ఉన్నారు. ఒంట్లో బాగాలేదా.

శివ : (నిద్రలేచినవాడిలాగ) ఆ.

శ్రీని : ఏమిటి మీలో మీరే ఏదో మాట్లాడుకొంటున్నారు?

శివ : ఏం లేదు. ఏం లేదు.

శ్రీని : పోనీండి చెప్పకపోతే. మీరే దాచుకోండి.

శివ : నీ దగ్గిర నాకు దాచటానికేముంది? సీనమ్మా ఎప్పుడైనా ఏదైనా దాచానా నీదగ్గర?

శ్రీని : ఇదుగో ఇలా అంటూనే మళ్ళ పెడతారు. ఆవేళ పొట్లంలో ఏముందీ చూడనిచ్చారా?

శివ : ఎప్పుడూ.

శ్రీని : ఇంతలోనే మరుపా. పదిరోజుల కిందట. జ్ఞాపకంలేదూ?

శివ : ఓ. అదా. ఏముందీ. మందు పొట్లాం.

శ్రీని : అయితే నన్నెందుకు చూడనిచ్చారు కాదూ?

శివ : మందు పొట్లాం ఏం చూస్తావు? కంటనా, కాసుల పేరనా.

శ్రీని : చాల్లెండి. ఆ పొట్లంలో ఏమున్నదీ నేను తెలుసుకోలేనట్టు. మీ ఆవిడకు గొలుసు చేయించి తీసుకెళ్లుతున్నారు. అది నేను చూస్తే ఎక్కడ అడుగుతానా అని చూపెట్టలేదు.

శివ : ఆ. నీకెలా తెలుసు.

శ్రీని : మీరు చెప్పకపోతే మాకు తెలియకపోదు.

శివ : నీకెలా తెలిసిందీ అంటా?

శ్రీని : మీ ఆవిడే చూపించింది లెండి.

శివ : అలాగా.

శ్రీని : గాభరా పడకండి. నేను అడగన్లెండి. నేను అడిగినా...

రా : అడుగుతుంది కాబోల్రా.

శివు : ఏమిటిరా.

రా : కంటో, కాసులపేరో, దీనికెక్కడ చేయించేదీ.

శివు : ఓ అదా. నే నంతా విన్నాను.

రా : ఏం దారిరా భగవంతుడా.

శి : సరే. ఇక్కడే దిగిపో.

రా : ఆఫీసో.

శి : ఆఫీసు మాట దేవు డెరుగును దిగిపో.

శ్రీని : ఏవండీ మాట్లాడరేం.

శివరా : ఆఁ. ఏదో ఆలోచిస్తున్నాను.

శ్రీని : ఏమిటి పిల్లలకి గాజులు చేయించడమా మానడమా అనా?

శివ : నీకెలా తెలుసు?

శ్రీని : ఓస్ని ఈమాత్రం కనుక్కోలేనా?

శివరా : స్టాపింగ్ హోల్డాన్.

శ్రీని : మీరూ దిగుతున్నారా?

శివరా : ఎక్కడికి?

శ్రీని : మరి బస్సాపమని కేకేశారే.

శివరా : నువ్వు దిగుతావుకదా అని.

శ్రీని : నేను దిగుతానని మీ కెలా తెలుసు.

శివరా : నా మనస్సులో విషయాలు నువ్వన్ని కనుక్కోగా లేంది, ఈమాత్రం నేను కనుక్కోలేనా?

శ్రీని: అంటే?

శివరా: అంటే ఏమిటో నీకే తెలుసు. నే నెందుకు చెప్పడం.

(బస్సు ఆగుతుంది)

శ్రీని: సరే. నే దిగుతున్నా. మరచిపోకండి.

శివరా: ఆఁ. ఆఁ. ఏమిటి మరచిపోవద్దంటావ్.

శ్రీని: అదే నే నడిగింది.

కండక్టర్: ఎరంగమ్మా. యాదూ వీరాదు. సార్ ఎదమిల్లే. ఎరంగమ్మా.

శివు: ఏమిరా రాముడూ.

రా: ఏం?

శి: బాగా తప్పించుకొన్నావే.

రా: ఏం నీకు కష్టంగా ఉందా?

శి: అవేం మాటలురా.

రా: మరి బాగా తప్పించుకొన్నావే. అని ఈసడించినట్టు అంటావేం?

శి: అదికాదురా. ఆవిడిక్కడ దిగుతుందని నీ కెలా తెలుసు అంటా.

రా: అవన్నీ నీ కనవసరం.

శి: చెప్పరా, నాకన్నా నీ కెవరున్నారు చెప్పు.

రా: చెప్పను.

శి: సరె దాచుకో పోనీ. ఆవి నేమిటడిగింది? . .

రా: ఏమిటి అడిగిందా? ఏమిటంటే - ఏమిటయితే నీ కెందుకూ, నువ్వేం ఆర్చేవాడివా తీర్చేవాడివా?

శి: అవును. ఆర్చేవాణ్ణీ, తీర్చేవాణ్ణీ నేనే చెప్పు.

రా: వెళ్లవోయ్ నువ్వు ఆర్చేదీ, తీర్చేదీ ఏవిటో నాకు తెలుసు, కబుర్లు చెప్పకు.

శి: లేదురా నాయనా, నీ కేమయినా అప్పులుంటే తీర్చేస్తాను.

రా: ఆస్తుంటే ఆర్చేస్తావ్. అంతేనా.

శి: వెళాకోళం కాదుగానీ, ఆవి నేమిటడిగిందో చెప్పు.

రా: ఏమి టడుగుతుంది. డబ్బు - డబ్బు డబ్బు.

శి: ఎంతడిగిం దేమిటి?

రా: ఓ రెండు వందలు.

శి: ఇస్తావా?

రా: ఇస్తాను రమ్మని. నే నేం కూచున్నానా? రెండు వందలుంటే పిల్లలకి గాజులు చేయించనూ.

శి: శుభస్య శీఘ్రం పిల్లలకి గాజులు చేయించు.

రా: డబ్బెక్కడుంది?


శి: డబ్బు లేనట్టే మాట్లాడుతావ్. నాకు తెలీదా? దిగు. అదుగో బంగారపు దుకాణం వెళ్ళు. చేయించు.

రా: మీ తాతగారి సొమ్ము దాచ నాయనా. పెట్టావ్?

శి: మీ తాతా మాతాతా వేరు కాదురా

రామారావు: నమస్కారం సార్.

(52 వ పేజీ చూడండి)



# నన్ను గురించే

(8 వ పేజీ తరువాయి)

రా : ఏమిట్రా అంటావ్.

రామా : నమస్కారం శివరామయ్యగారూ. పరధ్యానంగా ఉంటున్నారే.

శివ : ఏం రామారావ్రూ నువ్వా?

రామా : అవునండీ.

శివ : ఏం ఈ రూటులో వస్తున్నావ్? ఎక్కడెక్కావ్.

రామా: బ్రజుల్లా రోడ్డుదగ్గర ఎక్కాను.

శివ : ఆహా. అలాగా పలకరించావ్ కాదేం?

రామా : మీరు సీనమ్మతో మాట్లాడుతున్నారని పలకరించలేదు.

శివ : శీనమ్మను నీకెలా తెలుసు?

రామా : బాపుందండోయ్. శీనమ్మ ఎవరికి తెలీదు?

రా : ఏమిట్రోయ్. నా సంగతి వీడికి తెలుసుగాబోలు.

శివు : ఎవడ్రా వాడు?

రా : మా ఆఫీసులో గుమాస్తారా.

శివు : అయితే.

రా.: ఇంకేముందిరా, ఆఫీసు అంతా ఊదుతాడురా.

శివు : ఊదనీ నీకేం భయం?

రా : నీకు తెలీదురా. గొప్ప చిక్కొచ్చిందే.

రా : ఏమండీ. అలాగున్నారు. ఒంట్లో బాగులేదా. అరె. జ్వరం తగిలిందే. ఒళ్ళు మండిపోతోంది. ఇంత జ్వరంతో ఆఫీసుకి వస్తున్నారేం?

ఈమాత్రం జ్వరానికేనా?

రామా : అలా కాదు సార్. దిగండి. ముందు ఇంటికి పదండి.

శివ : వాడు చెప్పిందే రైటు. ముందు ఇంటికి పద.

రాము : నన్ను ఇంట్లోకిచేర్చి వీడు లోకమంతా కూస్తాడురా.

శివు : అయితే నీకేం భయం.

రామా: బస్సు ఎన్నిగంటలకి వస్తుందో టాక్సీలో పోదాం. ఏయ్ టాక్సీ. ఏయ్ టాక్సీ. (టాక్సీ, బస్సు, సైకిల్ గందరగోళం)

## 3

[జరుగుతున్నంతసేపూ ఆ లిండి యా రేడియో గ్రామఫోను రికార్డుల సంగీతం. తమిళపాట రెండు సెకన్లు. తరవాత ఎన్నాళ్ళిందెద విహాసుఖములలో - నా గయ్య రికార్డు.]

చిన్నమ్మాయి : నాన్న మన కెందుకు చేయిస్తాడే. తన పెళ్ళానికి చేయించుకోంటాడు గాని.

పెద్దమ్మాయి : అవున్లే. పెళ్ళమంటే బెల్లం.

చిన్న : పొద్దున్న చెప్తూ ఉంటే విని పించుకొన్నాడే కాదు.

శివు : ఒరేయ్ రాముడూ బస్సు దిగిపో. తిరుగు బస్సులో ఇంటికి వెళ్ళిపో.

రాము : నా ఒళ్ళు మండుకొస్తున్నదిరా.

శివు : అవును. అందుకే ఇంటికి వెళ్ళిపోమంటున్నాను. జ్వరం తగిలింది.

రా : జ్వరం కాదురా, రామారావుమీద ఒళ్ళు మంటరా ఇది.

రామా : మీరు నెక్స్టు బస్సులోఇంటికి వెళ్ళిపోండిసార్. నేను ఆఫీసులో చెప్తానులెండి.

రా : చూడరా ఆఫీసులో చెప్తానంటున్నాడు.

శివు : ఏమిటి చెప్తాడు నీమొహం.

రా : నన్ను గురించేరా. చెప్తాడురా. వాడెంతవాడేనురా. చెప్పితీరుతాడు.

రామా : పోనీండి నేను కూడా వచ్చి మిమ్మల్ని ఇంట్లో దిగబెట్టమన్నారా? స్టాపింగ్ హోల్డాన్. కండక్టర్ స్టాపింగ్ హోల్డాన్. (బస్సు ఆగుతుంది)

శివ : ఫరవాలేదోయ్ రామారావ్.

పెద్ద : ఎందుకు వినిపించుకుంటాడే? ఏబ్బు విషయం తప్ప నుకేదయినా మనస్సులో నాటుకొన్నా ఆయనకు ఇట్టే వినబడుతుంది.

చిన్న : పది రోజులాయి అడుగుతున్నామే - సమాధానం కూడా చెప్పడేం? చేయించను అంటే మళ్ళా అడుగుతామా?

పెద్ద : ఇలా అడిగితే లాభంలేదే. రాత్రి ఇంటికి రాగానే-విను గాజులు చేయించక పోతే మేం భోజనం చెయ్యమని పట్టుపడదాం.

చిన్న : అవును. అదే మందు. ఈ రేడియో వినిపించినట్టే అవి వినిపించాలి.

(టాక్సీ హారన్.)

రామారా : రత్తమ్మగారూ. తలుపు తలుపు.

పెద్ద : ఎవరడీ.

రామా : నేను తలుపు తియ్. (తలుపు తీసిన చప్పుడు) మీ నాన్నగారికి జ్వరం వొచ్చింది. మంచం వాల్చి పక్క వెయ్. అందాకా ఈ పడకకుర్చీలో పడుకోండి సార్.

శివరా : చిన్నా, అమ్మేదే?

చిన్న : శీనమ్మగారింటికి వెళ్ళింది నాన్నా.

శివ : శీనమ్మగారింటికా?

చిన్న : అవును నాన్నా. బంగారమ్మా, రాజారాంగారి కోడలూ వస్తే అందరూ కలసి వెళ్ళారు.

పెద్ద : పక్క వేశాను పడుకో నాన్నా.

శివ : సరేనమ్మా. రామారావ్.

రామా : ఏం సార్.

శివ : ఆఫీసులో చెప్తావుకదూ.

రామా : చెప్తాను సార్. మీరు పడుకోండి.

శివ : రేడియోలో ఏమిటోయ్ పాట.

రామా : ఆఫ్ చేసేమన్నారా?

శివ : ఉండనీ. చూడూ పెద్దమ్మాయ్.

పెద్ద : ఏం నాన్నా.

శివ : ఆ డ్రాయరులో చెక్కు బుక్కు తే అమ్మా.

పెద్ద : ఎందుకు నాన్నా.

శివ : తేవే అమ్మా. చూడూ రామారావ్. బంగారం ధర ఎంతోయ్?

రామా : నాకు తెలీదుసార్.

శివ: ఎంతో ఉండదు. డెబ్బయి అయిదో డెబ్భై ఆరో ఉంటుంది. చెక్కు రాసిస్తా. మా అమ్మాయికి సాయంత్రం ఆఫీసునించి వచ్చేటప్పుడు గాజులు కొనితే.

చిన్న : మా కిప్పుడొద్దు నాన్నా.

రామా : ఇప్పుడేం తొందరొచ్చింది. రేపు మీరే వెళ్ళి కొందురుగాని. నాకు ఆ నగల సంగతి తెలీదు.

శివ : ఫరవాలేదు కొనవయ్యా, కొను.

పెద్ద : ఇదుగో నాన్నా పుస్తకం,


## బహుమతి రు. 550
(గవర్నమెంటు రిజిష్టర్డు)

### తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులు పూచి మోసపోవద్దు. అది తాత్కాలికం. మా సువాసనగల 'మన్ మోహిని హేర్ ఆయిల్' అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగావుంచును. ఇదిగాక మెదడుకు బలవిచ్చును. 'ఉన్మాదము, తలనొప్పి' వగైరా జబ్బులు రానీయదు. 'జ్ఞాపకశక్తి'ని, కంటిచూపును వృద్ధి చేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 3-8-0 3 సీసాలు రు. 9-0-0. సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒకసీసా రు. 7/-లు. 3 సీసాలు రు. 18/-ఇది పనిచేయదని నిరూపించిన రూ. 500/-

BEHAR LABORATORIES,
(14) P. O. Rajdhanwar (H. Bagh.)

రామా: ఎందుకు సార్, నాకు తెలీ దంటేను.

శివ: అయితే రామారావ్ ఓ సంగతి అడుగుతాను. బస్సులో నాపక్కన ఎవరు కూర్చున్నారు?

రామా: ఎవరో ఆడదానిచే కూర్చుంది.

శివ: నిజం.

రామా: నిజం సార్. [illegible] రోడ్డు దగ్గర్నుంచీ నేను ఎదురుగుండా నించొనే వున్నాను.

శివ: అయితే నే నెవరితోటీ మాట్లాడ లేదన్నమాట.

రామా: మీలో మీరే ఏదో మాట్లాడు కొంటున్నారు.

శివ: ఆహా, అలాగా. రామారావ్. నీకు శివమ్మగారి ఇల్లు తెలుసా.

రామా: తెలుసు. ఎందుకు.

శివ: నా ఆవిడ అక్కడే ఉంటుంది రమ్మని చెప్పు. కంద చెప్పు. గాజులు మరచిపోకు. త్వరగా తీసుకురా.

[గాజుల చప్పుడు]

పెద్ద: ఇదుగో నా కైజా.

చిన్న: ఇంటండి.

రామా: వెళ్తొస్తాను సార్. డాక్టర్ని కూడా పంపిస్తాను.

శివ: డాక్టరెందుకోయ్, నేను బాగానే ఉంటాను.

రామా: తలుపేసుకోండి అమ్మాయిగార్.

శివ: అయితే బస్సులో నీకు తెలిసినవా ళ్ళెవ్వరూ నాపక్కన కూర్చోలేదంటావు.

రామా: లేదు సార్. ఏమలా అడుగుతున్నారూ?

శివ: ఏం లేదు. వెళ్ళిరా. [illegible] (రామారావు వెళ్ళిపోతాడు. [illegible]) చిన్నా ఇలారా. ఎందుకు కన్నీళ్లు!

చిన్న: ఏం లేదు నాన్నా.

శివ: నాకు తెలుసులే. ఆ కన్నీళ్ళు నన్ను గురించే. అవునా.

చిన్న: కాదు నాన్నా.

శివ: అవును. నన్ను గురించే, ఏం!

చిన్న: అవును నాన్నా.

శివ: సరే, ఫ్లాస్కులో కాఫీ ఉంటేనా చూడు.

శి: ఏంరా మాటాడవూ.

రా: ఏం.

శి: గుమ్మడికాయల దొంగలైపోయావే.

రా: అంటే.

శి: ఏం లేదులే. మనస్సులో చేసిన పాపం, బంగారంతో హరించుకుపోతుందా?

చిన్న: కాఫీలేదు నాన్నా.

నాన్నా నాన్నా ఏమిటి నాన్నా. మీలో నువ్వే మాట్లాడుకొంటున్నావ్? అక్కా ఇలా రావే.

శి: ఏమీ లేదమ్మా. నన్ను గురించే భయపడకు. ★

# ★ కోడలు ★

(౧ వ పేజీ తరువాయి)

లేదే' అంది లక్ష్మి జట్కా దిగి యింట్లోకి వస్తూనే.

'అదేమిటి లక్ష్మీ. ఉత్తరం ముక్క కూడా లేకుండా వచ్చేశావు. ఒక్కదానివే వచ్చేశావేమిటి' అంటూ కాళ్ళకు నీళ్ళిచ్చింది రాజ్యం.

'వారికి సెలవు దొరకలేదు వదినే. అన్నయ్యను స్టేషనుకు రమ్మని టెలిగ్రాంయిచ్చి నన్ను నిన్న మెయిలెక్కించారు. స్టేషనులో అన్నయ్య కనుపించలేదు. నేనే బండీ చేసుకొని వచ్చాను' అన్నది లక్ష్మి.

ఇంతలో రామం యింటికి వచ్చాడు. 'ఏమే లక్ష్మీ. క్షేమంగా వచ్చావా' అన్నాడు చెల్లెలితో.

'ఆ - ఖులాసాగానే వచ్చానన్నయ్యా. బావ యిచ్చిన టెలిగ్రాం అందలేదా అన్నయ్యా' అన్నది లక్ష్మి.

"అందిందమ్మా. ఆఫీసుపని తొందరవల్ల స్టేషనుకు రాలేదు. అయినా యిది నీకు క్రొత్తచోటు గాదుగా" అన్నాడు రామం.

నాలుగయిదు రోజులు గడిచిపోయినవి. రామం చెల్లెలితో అంతయిదిగా మాట్లాడ లేదు. లక్ష్మికి కారణం తెలియలేదు. ఒక నాడు సాయంకాలం వంటయింట్లో నున్న తల్లితో అంది. 'అమ్మా. ఎందుకమ్మా అన్నయ్య అదోరకంగా వున్నాడు. యిది వరకుమాదిరి సరదాగా మాట్లాడటమే మానే శాడు. బావనుగురించి అడగనన్నా లేదు. ఏమి జరిగిందమ్మా యీమధ్య?'

'ఏముంది లక్ష్మీ. వాడిప్పుడు పూర్తిగా మారిపోయాడు. అన్నింటికీ రాజ్యంలా అవాలా అంటాడు. నేనూ ముద్ద తింటేనే అంతా అయిపోతున్నట్లు మాట్లాడు తాడు, వదినకీ అన్నయ్యగాదమ్మా యిప్పుడు. 'ఏంచేస్తాం' అని కంట తడిపెట్టింది సుభద్రమ్మగారు.

'అయితే వచ్చిందుకు గమ్మునవుని ప్రాయింటానమ్మా. ఏదో కష్టమో, సుఖమో అక్కడే వుండిపోయేదాన్ని. పోనీ మనం యిద్దరమూ పండగ వెళ్ళంగానే అక్కడికి పోదాం. నీవంటే మాకేం ఎక్కువ లేదమ్మా. వారుకూడా ఎంత మంచివారనుకొన్నావు. ఇక్కడ అన్నయ్యకూ బాధ తగ్గుతుంది.'

'అదేంమాట తల్లీ. నీవంటే ఏమిపోయింది గాని నే నెందుకమ్మా అక్కడికి. కన్న కొడుక్కే భారం అయితే పరాయమ్మ కన్న కొడుక్కేమిటుకు భారంగాదూ. చిన్న లక్ష్మీ. ఏదో వచ్చి చూశావు. అంతే చాలు తల్లీ. అప్పుడప్పుడు వచ్చి పోతుండమ్మా. పండగ వెళ్ళంగానే వెళ్ళిరా అమ్మా. పాపం ఆయన హోటలు తిండితో బాధ పడుతున్నారు గాబోలు' అన్నది సుభద్రమ్మ గారు. రాజ్యం ప్రక్కగదిలో కూర్చొని యీ సంభాషణంతా వింటూనే వున్నది. తనభర్త తప్పక శ్రోతలో పడ్డాడుగదా అని విచారించింది.

## 5

'అదేమిటి రాజ్యం పండగపూటు క్రొత్త చీర కట్టుకోవన్నా లేదు' అంది సుభద్రమ్మ గారు కోడలితో.

'ఆ. ఎందుకులే అత్తయ్యా. అందరికీ లేనిపండుగ నాకేనేమిటి' అన్నది ముక్తసరిగా.

'బాగుందమ్మ. ఏదో నన్ను అనడానికి కొన్నాడు. నీకు కట్టుకుంటే నీకేం పోయింది వదినా' అన్నది లక్ష్మి రాజ్యంతో.

'ఊరుకో లక్ష్మీ' అని మాత్రం అన్నది రాజ్యం. అంతలో రామం అడిగాడు రాజ్యాన్ని. 'రాజ్యం. నేనంతో సరదా పడి చీర కొంటే నీవు కట్టుకోనన్నా లేదు. ఎందుకని?'

'తర్వాత మీకే తెలుస్తుందిలెండి' అని మాత్రం ఆసేసి ఊరుకొంది.

మర్నాడే లక్ష్మి అత్తవారింటికి బయలు దేరింది.

'ఏదారాజ్యం, అమ్మాయి యిన్నాళ్ళకే వెళ్ళి

అమృతమువంటి

అనంగ ప్రభాయాకృతి

సుందరమైన యౌవ్వనానికి. ప్రకాశవంతమైన తేజస్సుకు. ఉత్తమమైనది, ధాతువును వృద్ధిపరచి వృద్ధిచేయును బలహీనతచెందిన నరములకు శక్తిని, పటుత్వమును చేకూర్చును. సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలసంజీవి.

30 మాత్రలు రు. 10. 15 మాత్రలు రు. 5.

మదన మంజరి ఫార్మసీ

184, వైనాబజారు రోడ్డు. మద్రాసు.

బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పాత రోడ్డు

రాజమండ్రి-ఈశ్వరరావ్ & కో. మెయిన్‌రోడ్డు.

నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ -ట్రంకురోడ్డు

ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి